# 32

# సిలువ విషయమైన అభ్యంతరం

## మత్తయి 16:16-23; 26:31-35;

## మార్కు 8:27-33; 14:27-31

*"అయితే మేము సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము. ఆయన యూదులకు ఆటంకముగాను అన్యజనులకు వెఱ్ఱితనముగాను ఉన్నాడు; గాని యూదులకేమి, గ్రీసు దేశస్థులకేమి, పిలువబడినవారికే క్రీస్తు దేవుని శక్తియును దేవుని జ్ఞానమునై యున్నాడు" (1 కొరింథీయులకు 1:23, 24).*

గొప్ప అపొస్తలుడైన పౌలు ఇలా చెప్పాడు, *"అయితే మన ప్రభువైన యేసు క్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక ..."* (గలతీయులకు 6:14; KJV; నొక్కి చెప్పింది నాది). సిలువ యొక్క వేదనలోనుండి సిలువ యొక్క మహిమ వచ్చినది. దేవుని కుమారుడు సిలువపైన ఆయన మరణమును ఒక మహిమగల విజయముగా మార్చాడు.

ప్రజలయెడల దేవునికి ఉన్న గొప్ప హృదయాన్ని బయలుపరచబడింది. ఆయన కుమారుని ద్వారా ఆయన సమస్తమును చెప్పాడు. అంతకు మించి ఆయన ఏమి చెప్పగలడు? సాతాను మనందరి నేత్రములను సిలువవైపు చూడనీయకుండా గ్రుడ్డితనమును కలుగజేయుటకు తాను చేయగల ప్రయత్నాలంతా చేసాడు. మనము దానిని నిరాకరించునట్లుగా, మన జ్ఞానమునకు అది తిరుగుబాటు మరియు వేళాకోళముగా చేయుటకు చూచుచున్నాడు. కావున, "సిలువ యొక్క ప్రమాదంను" గుర్తించుటకు కౄరమైనది. దేవుడు సిలువ ద్వారా మనలను రక్షించుటకు ఎన్నుకొన్నాడు, కాని దానివైపు మనము ఎక్కిరించునట్లుగా అపవాది మనలను నడిపించుటకు వెదకుచున్నాడు. "సిలువ యొక్క ప్రమాదంను" మనము అర్థము చేసుకొనలేక పోయినట్లైతే, ఈ లోక దేవత, అపవాది ఏమి చేయుచున్నదో ... మనము తెలుసుకొనలేము! మనలను మనము వాటిచేత మోసపర్చబడుటకు మనము ఆయన రూపకల్పనలను అపార్థము చేసుకొంటున్నాము!

పాఠములు, పాటలు, పుస్తకములు, కళ, మరియు ప్రతి దిన సంభాషణలు అన్ని సిలువతో ప్రతిధ్వనించుచున్నవి. ఎలాగు, అప్పుడు, దానిలో ఏదైన ప్రమాదం ఉండగలుగునా? "బాలుడైన చక్కని యేసును" లేదా "సిలువమీద చనిపోవుచున్న ఒక నిస్సహాయమైన మనుష్యుని" మరియు "ఏ హాని చేయని ఒక మనుష్యుని" గూర్చి కొందరు మాట్లాడుదురు. సిలువ యొక్క కథను భావావేశాలతో కూడిన ఒక దేవతా

కథలాగ ఇది చేస్తుంది. ప్రఖ్యాతిగాంచిన ప్రసంగము హింసను, రక్తమును, మరియు సిలువయందు ఉన్న కౄరత్వమును తొలగించింది; ఇది సిలువను బాధలేనిదిగాను మరియు తత్‌ఫలితంగా ఫలించనిదిగాను చేస్తుంది.

బహుశా ఈ దినములయందు జీవించుచున్న ఏ ఒక్కరు కూడా ఒక సిలువ వేయబడుటను చూచి ఉండరు. అలాంటి ఒక మరణము మాటలలో వివరించలేనంత అవమానకరమైనది. మన దృక్పథంలో నుండి, సిలువ వేదనను గ్రహించుట దాదాపు అసాధ్యమైనదే. మన చర్చి కట్టడములమీద సిలువను ఉంచుదుము; అది అందముగాను మరియు ఆభరణముగా మనము ఆలోచింతుము. ఎలాగైనా, సిలువ ఒక “సరియైన నిర్మాణము” మాత్రమే కాదు; అది ఒక “అర్థవంతమైన కథ” కాదు. యేసు మరణము లోని అర్థమును తెలియకపోయినను మనుష్యులు సిలువను మహిమపరచుచున్నారు. సిలువ అనునది ఒక భావావేశములో ఉన్న ఒక కథ కాదు; మనుష్యుల కొరకు దేవుని కుమారుని యొక్క చారిత్రికమైన మరణం అది.

మనము జీవితమును ప్రేమిస్తాము; సిలువ మరణము యొక్క ఒక ప్రదర్శన. మనము విజయము కావాలని కోరుకొంటాము; ఓటమితో సిలువ మొదలవుతుంది. మనము శాంతిని వెతుకుతాము; సిలువ యుద్ధ ఫలితం. మనము అందమును ప్రేమిస్తాము; సిలువ వికారమైనది. మానవుడు ఏమి పొందాలని వెదుకుచున్నాడో దానినుండి సిలువ పూర్తిగా వేరైనది, “దేవుడు దేవుడుగా ఉండుటకు ఎంత ధైర్యము!’ ’ అని విమర్శకులు ఆక్షేపించుదురు. ఎప్పటికీ, ఆయన యిప్పుడు, అప్పుడు మరియు ఎల్లప్పుడు దేవుడైయుండును! ఆయన, ఒకే ఒక నీతిమంతుడైన దేవుడుగా, ఒక సిలువ మీద వేదనతోకూడిన మరణము ద్వారా మన పాపములను భరించుటకు ఆయన కుమారుని ఎన్నుకొన్నాడు.

ఆయన ప్రమాదమును తెచ్చునని తన శిష్యులతో యేసు ఖచ్చితముగా చెప్పినాడు (మత్తయి 16:16–23; 26:31–35; మార్కు 8:27–33). క్రీస్తు (స్కాండలైజ్డ్) “scandalized”[1] అను గ్రీకు పదమును కూడా ఉపయోగించినాడు, తనను వెంబడించువారికి తనయందు హాని కలుగునని చెప్పాడు (మార్కు 14:27–31; యోహాను 6:60, 61).

యేసు మరియు సిలువ మీద ఆయన మరణము వలన ప్రజలు బాధింపబడ్డారు. సిలువ వేయబడిన ఒక సాధారణ నేరస్తుడు వారి రక్షకుడు ఎలాగయ్యాడోవారు చూడలేకపోయారు. గౌరవమైన రోమా సమాజములో “సిలువ” అను పదము, అసభ్యతతో కూడినది, సమాజంలో వాడకూడని పదం. యేసు సిలువవేయబడుట అను ఆలోచన పేతురునకు చాలా బాధాకరముగా ఉన్నది; యేసును దానినుండి రక్షించుటకు అతను ప్రయత్నించినాడు. అతను విసుగు చెందియున్నాడు. దేవుడు పనులను తన మార్గములో జరిగించుటకు మనము ఇష్టపడం! పాత నిబంధన లేఖనాలు మ్రానును (సిలువను) శాపగ్రస్తమైనదిగా చిత్రిస్తుందని పేతురు ఎరిగియున్నాడు (ద్వితియోపదేశకాండము 21:23; అపొస్తలుల కార్యములు 5:30; చూడు గలతీయులకు 3:13); యేసు అలాంటి ఒక మరణము పొందుటకు అతనికి యిష్టములేదు.

అతనితో అపవాదిని గుర్తించుచూ, యేసు పేతురువైపు వెంటనే మరియు దృఢంగా స్పందించాడు (మత్తయి 16:23). ప్రజలు వారి శత్రువులను గద్దించగలరు, కాని వారి స్నేహితులను ఎలా గద్దించాలో వారికి తెలియదు. యేసు అతనిని గట్టిగా మందలించి మరియు ఆయన మార్గమునుండి తప్పుకొనుమని చెప్పాడు, ఎందుకంటే, ఆయన సిలువ యొద్దకు వెళ్ళుతున్నందున.

సిలువ యేసునకు యుద్ధ భూమి. గెత్సేమనే తోటలో అయన "చెమట రక్తబిందువులవలె పడినది" మరియు సాధ్యమైతే, మరొక మార్గము కొరకు దేవునికి ప్రార్థన చేసాడు (లూకా 22:40–44). అక్కడ సిలువ తప్ప మరొక మార్గము లేదు.

పౌలు సువార్తను గూర్చి సిగ్గుపడలేదు (రోమీయులకు 1:16, 17). మనము సిగ్గుపడుదుమా? శోధన ఎప్పుడు సిలువను మార్చివేయును, దానిని తగ్గించుటకు. పౌలు "సిలువ విషయమైన అభ్యంతరమును" మాత్రమే గాక, క్రీస్తును "ఒక అడ్డబండగా" (రోమీయులకు 9:31–33) కూడా గలతీయులకు 5:11 (NKJV) నందు బయలుపరచినాడు. సిలువ యూదులకు ఆటంకముగాను మరియు అన్యజనులకు వెఱ్ఱితనముగాను ఉన్నదని అతను బోధించాడు (1 కొరింథీయులకు 1:17–25).

సిలువను అర్థము చేసుకొనలేకపోతే, యేసు మన కొరకు తెచ్చిన రక్షణను మనము అర్థము చేసుకొనలేం. పాపం విషయమై న్యాయముగా తీర్పుతీర్చు ఒక్కే మార్గము ద్వారానే పాపమును ఓడించగలం అని దేవుడు సిలువ యొద్ద చెప్పాడు. సిలువతో పనిలేకపోతే, దేనితోను పని లేదు!

భూమి మీద సిలువ అంతటి విమర్శనాత్మకమైన, హానికరమైన, లేదా వేరుపరచబడునంతటి విషయము మారొకటి లేదు. యేసు ప్రజలలో కోపమును పుట్టించినట్టుగా ఎవరూ చేయలేదు, చేస్తూ ఉండరు!

*దేవుడే న్యాయవంతుడు, మానవుడు కాదు, గనుక సిలువ అభ్యంతరపరచును.* (1) మన సమస్య *పాపము గనుక* దేవుడు మంచివాడు. (2) *పాపమునకు* ఒకే సమాధానం *సిలువ గనుక* దేవుడు మంచివాడు*!* పాపులు తప్పిపోయారు. నిరీక్షణలేకుండా, మరియు నరకముతో బంధించబడియున్నారు. ఇది మనలను బాధిస్తుంది. మనకు రక్షణ అవసరమై ఉన్నంతగా తప్పిపోయున్నామని మనలో అనేకులం ఒప్పుకోటం లేదు. పాపులు వారి దోషములను గూర్చి తెలుసుకొనుటకు, లేదా గుర్తుచేయబడుటను యిష్టపడరు. మనము పాపులము అని చెప్పుకొనుట ద్వారా మన గర్వం, స్వార్థం, మొండితనం మరియు పాపంతో కూడిన హృదయములను వెతిరేకించును. క్రీస్తు భక్తిహీనుల కొరకు, అనగా, పాపుల కొరకు చనిపోయాడు (రోమీయులకు 5:6–8). మనమందరము అర్హులమే!

*పాపులు అనర్హులు, సంపాదించుకోలేరు, రక్షణను కొనలేరు గనుక సిలువ బాధించును యిక్కడ మనం కృపయొక్క అభ్యంతరమును చూడగలం!* మానవుడు తనను తాను రక్షించుకొనలేడు. ఎలాగైనా, న్యాయవాది ఏమి కోరుకొన్నాడో, దానిని కృప అనుగ్రహించింది. యేసు దానినంతటిని చెల్లించాడు. పాప మానవుడు యేసు లేకుండ శాశ్వతంగా సహాయం లేనివాడు! మానవుడు సిలువను ఊహించలేడు లేదా

వివరించలేడు – అతను కేవలం వినయంతో దానిని నమ్మగలడు. ఇది మనలను బాధపరుస్తుంది.

*"మన మార్గముల" ద్వార దేవునికి ప్రత్యుత్తరం యివ్వలేము గనుక సిలువ బాధిస్తుంది.* యేసు "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" అని చెప్పాడు (యోహాను 14:6). ఆయన ప్రతిపాదన స్థిరమైనది, సంకుచితమైనది, విశిష్టమైనది, భరించలేనిది, మరియు తీర్పు కలిగినది … కాని అదే సత్యం. అలాంటి ఒక తీర్మానం హానికరమైనది (చూడు అపొస్తలులు కార్యములు 4:11, 12). మనము మనుష్యులను సంతోషపెట్టుటకు చూచుదుమా లేకా దేవునిని సంతోషపెట్టుటకు చూచుదుమా? (యోహాను 12:42, 43; అపొస్తలుల కార్యములు 5:29). యేసుకు వేరుగా ఏ పాపి రక్షింపబడలేడు. దేవుడు సిలువను ఎక్కడ ఉంచాడో మనముకూడా దానిని అక్కడ ఉంచుటకు సమయము వచ్చినది. దేవుడు తనకు తానుగా … తనను తాను సమర్పించుకొన్నాడు … మనలను రక్షించుటకు … మనలందరినుండి!

*సిలువే …*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]"Scandalized" అను పదమునకు గ్రీకు పదం *skandalizo*నకు అర్థము "తొట్రిల్లుట."